**Eenadu**

# పోలీసు డ్రైవర్, మెకానిక్ పోస్టులకు ఉద్యోగ ప్రకటన

- **159 పోస్టులను భర్తీ చేయనున్న ఏపీ పోలీసు నియామక మండలి**

**ఈనాడు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు విభాగంలో మెకానిక్, డ్రైవర్ (కానిస్టేబుల్) ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ఏపీ పోలీసు నియామక మండలి శుక్రవారం ప్రకటన జారీ చేసింది. మొత్తం 25 మెకానిక్, 134 డ్రైవరు పోస్టులకు ఈ ప్రకటన ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు ఏపీ పోలీసు నియామక మండలి ఛైర్మన్ అతుల్ సింగ్ వెల్లడించారు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్టోబరు మూడో వారంలో శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తారు. నవంబరు మూడో వారంలో తుది రాత పరీక్ష ఉంటుంది. పురుష అభ్యర్థులు మాత్రమే వీటికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఈ ఉద్యోగాలకు ప్రాథమిక పరీక్ష ఏమీ ఉండదు.

**పూర్తి వివరాలు ఈనాడు.నెట్‌లో**